# స్తెఫను మరియు మహాసభవారు

## (Stephen and the Sanhedrin)

**అపొస్తలుల కార్యములు 6వ అధ్యాయము**

| |
|---|
| దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ, అపొస్తలులు, సంగము: హెబ్రీయులు, గ్రీకు యూదులు, ఆత్మపూర్ణులైన ఏడుగురు మనుష్యులు, హతసాక్షియైన స్తెఫను, ప్రధాన యాజకుడు, మహాసభ, ధర్మశాస్త్రోపదేశకులు, సౌలు అను యువకుడు. లిబెర్తీనుల సమాజము. |

అపొ. కార్య. 6:7. "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి." ఈ ప్రకటనతో లూకా యెరూషలేము సువార్తీకరణను ముగించినాడు. యేసు తరువాత కదలిక ఇశ్రాయేలు లోని ఇతర ప్రాంతములలో ప్రారంభమైనది మరియు ఇది మన తరువాత పాఠమవుతుంది. యూదా నాయకులను స్తెఫను ఎదుర్కొనుట లూకా వృత్తాంతములో ఒక కొక్కెమువలె పనిచేస్తుంది.

గమనిక: అపొస్తలుల కార్యములు అను పేరుగల పత్రములో దేవుని సువార్తీకరణ ప్రణాళిక దిశను మార్చు,పైన చెప్పిన ప్రకటనలు మరియు అలాంటి ఇతర ప్రకటనలు లూకా వాడినాడు. ఈ విషయములో సువార్తీకరణ ప్రణాళిక యెరూషలేము నుండి యూదయ సమరయ ప్రాంతములకు తీసుకొని పోబడినది. అపొ. కార్య. 8:1 చూడండి. ప్రాంతము మారినది మరియు కొంత వరకు ప్రజల సంస్కృతి కూడ మారినది. ఇది యేసు ఆజ్ఞ యొక్క మార్గదర్శకాల ప్రకారము జరిగినది (1:8). అదే మాదిరి ఇతర ప్రకటనల కొరకు 9:31, 12:24; 16:5; 19:10, 20; 28:30, 31 చూడండి.

**దృశ్యము 1:** 6:1-7. సంఘము సంఖ్యలో అభివృద్ధి చెందుచున్నది అలాగే తమ్మును తాము పోషించుకొనలేని విధవరాండ్ర కొరకు అనుదిన ఆహారము పంచవలసిన అవసరము ఎక్కువైనది. బోధకు ప్రతి స్పందనను గమనించండి: 3,000, 2:41; 5000, 4:4; పురుషులును, స్త్రీలును, 5:14; శిష్యుల సంఖ్య విస్తరించుచుండెను, 6:1; యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి. 6:7

ఎ. శిష్యులు వారి వారసత్వ ప్రకారము రెండు గుంపులుగా విడిపోయినారు. వారంతా యూదులు, అయితే వారిలో కొందరు గ్రీకు యూదులుగా విడిపోయినారు. వారు ఆసియాలో రోమా సామ్రాజ్యపు ఉమ్మడి భాషయైన గ్రీకు మాట్లాడెడివారు. యెరూషలేము ప్రాంతములో నివసించిన వారు హెబ్రీయయూదులుగా తెలియబడినారు. వారు హెబ్రీభాష మాట్లాడెడివారు బహుశా అరామిక్ భాష కూడ మాట్లాడి ఉండవచ్చును. 6:1

బి. రక్షణ పొందినవారికి మొదట మూడువేలమంది చేర్చబడినప్పుడు, ఆహారము మరియు గృహోపకరణములు పంచుకొను అవసరత ప్రారంభమైనది (2:44, 47). వీరిలో అనేకమంది ఇతర దేశములనుండి యెరూషలేమునకు వచ్చిన వారు (2:5-11). వారు యేసుక్రీస్తును గూర్చి మరి ఎక్కువ నేర్చుకొనుటకు, సువార్తీకరణ సహవాసములో పాలుపంపులు పొందుటకు యెరూషలేములో ఉండాలనుకొన్నారు (2:42; 4:31). "అన్ని విషయములు సమిష్టిగా కలిగి యుండుట" అను ప్రణాళిక కుప్ర నుండి వచ్చిన లేవీయుడైన యోసేపు (బర్నబా), మరియు అననీయ, సప్పీరలాంటి వారితో కొంత వరకు సహకరించబడినది. (4:36; 5:1,2)

సి. మొదటిలో పండ్రెండు మంది అపొస్తలులు సంఘముపై విచారణకర్తలుగా ఉండేవారు. తరువాత పెద్దలు నియమింపబడినారు (11:30). వారందరూ రాజైన యేసుచేత పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడినారు. యోహాను 14:26; 15:26,27; 16:12-15 చూడండి.

డి. ప్రార్థించుట (ప్రభువు కోరికతో అడుగువేయుట) మరియు యూదులలో "నశించిన వారికి" (2:40-42), రక్షింపబడిన వారికి "వాక్యం బోధించుట" పండ్రెండు మంది ముఖ్యసంబంధమైయున్నది. ఈ పండ్రెండు మంది, ఆత్మతో జ్ఞానముతో నిండుకొనిన ఏడుగురిపై చేతులుంచిరి. వారు సంఘ సామూహిక కార్యక్రమముల కొరకు బాధ్యత పుచ్చుకొనిరి. త్వరలోనే వారంతా చేదరిపోయినారు కాబట్టి, సామూహిక జీవన వైఖిరి ఆగిపోయినది 8:1. అయితే, భయంకరమైన కరవులు సంభవించిన సమయములలో, విశ్వాసులు "నీవు తిను నేను తింటాను" అను సమిష్టి సూత్రమును అభ్యసించుట ద్వారా వారి మనఃపూర్వక ప్రేమను ప్రదర్శించినారు అపొ. కార్య. 11:28-30; 2 కొరింథీ. 8:14 చూడండి. ఏడుగురిలో అత్యధికులు గ్రీకు పేర్లు కలిగియుండుట వలన వారు గ్రీకు మాట్లాడు యూదులనిసూచించుట సరైనది. ఒకరు యూదుల మత ప్రవిష్టుడైన నీకొలాస్, విగ్రహారాధన నుండి యూదా మతములోనికి మార్పుచెందినవాడు.

**దృశ్యము 2:** 6:8-7:60. పట్టణము వెలుపలనుండి వచ్చిన యూదులు, సమాజపు మందిరపు వారు, స్తెఫనును చంపునట్లు వారి అబద్ధములతో మహాసభను కదిలించి నారు.

ఎ. స్తెఫను పరిశుద్ధాత్మ శక్తి కలిగిన క్రొత్త బోధకుల గుంపులో ఒకడు (10). "మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు" అని అతడు వారి మీద నేరము మోపు వరకు, వారు స్తెఫను చెప్పిన ఇశ్రాయేలీయుల చరిత్ర సారాంశమంతటిని

వినియున్నారు. మీరు ఆ నీతిమంతుని అప్పగించి చంపితిరని కూడ అతడు వారి మీద నేరము మోపినాడు. "వారీ మాటలు విని కోపముతో మండిపడి అతనిని చూచి పండ్లు కొరికిరి." 7:54

బి. అయినప్పటికి, స్తెఫనును చంపుటకు వారిని కదిలించినదేమిటి? "ఆకాశము తెరువబడుటయు, మనష్యు కుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచి యుండుటయు చూచుచున్నానని చెప్పెను," (7:56) ఇట్లు ప్రకటించినప్పుడు వారతనిని చంపిరి. ఇంక సంఘము యొక్క అధిపతి మరియు రక్షకుడుగా యేసు అక్కడ నిలువబడియున్నాడు. 5:31

సి. "సాక్షులు సౌలు అను ఒక యౌవనుని పాదముల యొద్ద తమ వస్త్రములు పెట్టిరి." 7:58

స్తెఫను చివరి ప్రార్థన యూదుల కొరకైనది. విశ్వాసులకు క్షమించుటపై పాఠము: "ప్రభువా, వారి మీద ఈ పాపము మోపకుము." 7:60

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. **సంక్షేప వాక్యములు:** దయచేసి, అపొ. కార్య. 6:7; 9:31; 12:24; 16:5; 19:20; 28:30,31 లేఖనములను చదువుము.

1. ఈ లేఖనములలో ఉన్న వాటిని గూర్చిన పోలికేమిటి?
2. ఈ సంక్షేప వాక్యమునకుముందు సంభవించిన దానిని గూర్చి ప్రతి లేఖనము ఏమి సూచిస్తుంది?
3. జరిగిన దానిని గూర్చిన సందేశమును ఎలా వర్గీకరిస్తావు?

   ఎ. అనుకూలముగా. బి. ప్రతికూలముగా.
4. పైన చెప్పినవి జరుగుటకు ఏది కారణమో, క్రింది వాటిలో సంబంధం కలిగి ఉన్నది ఏది?

   ఎ. దేవుని నిత్యము ఆరాధించుటకు సంఘముల యొక్క నిర్ణయము.

   బి. సంఘ సభ్యులకు నాణ్యమైన బైబిలు తరగతులు నిర్వహించుట.

   సి. అపొస్తలులతో మరియు సంఘ సభ్యులతో సహకరించుటలో పరిశుద్ధాత్మ యొక్క సహాయముతో పరలోకమునుండి మన ప్రభువు/రాజు నడిపిస్తున్న సువారీకరణ ప్రణాళికలు.
5. ప్రతి సంక్షేప వాక్యము తరువాత భౌగోళిక మార్పు ఎలా జరిగినది?
6. సువార్తీకరణ ప్రణాళిక ఎక్కడ ప్రారంభింపబడి ఏ దిశలో వెళుతున్నట్లు కనిపిస్తుంది?

బి. **దృశ్యము:1. సంఖ్యాభివృద్ధి శ్రమలు.**

1. యేసు సువార్తీకరణ యూదుల కొరకైనప్పటికి, లూకా ద్వారా రెండు గుంపుల ప్రజలు గుర్తింపబడినారు. దయచేసి వారి పేర్లు వ్రాయండి.
2. తన సంపదను పంచుకొనుటలో మాదిరియైన ఒక క్రైస్తవుని పేరు చెప్పుము. అతడేమి చేసినాడు?
3. సంఘము ఉనికిలోనికి వచ్చిన ప్రాథమిక సంవత్సరములలో ఒక గుంపు నుండి మరొక గుంపునకు నాయకత్వ బాధ్యతలు ఎలా మార్చబడినవి?
4. కొందరు సంఘ సభ్యుల భౌతిక అవసరతలు తీర్చుటలో ఆత్మ పూర్ణులైన కొంతమందికి అధికారమును పంచిపెట్టుటకు పండ్రెండు మంది అపొస్తలులు ఎందుకు ఆశపడినారు?
5. నేడు సంఘము సమిష్టి జీవన విధానమును అభ్యసించవలెనని యేసు ఆజ్ఞాపించి యున్నాడా?

సి. **దృశ్యము: 2. స్తెఫను మరియు మహాసభ.**

1. యేసు సువార్తీకరణనందు ఇలా ముఖాముఖిగా కలుసుకొనుట ఎలా ముఖ్యమైనది?
2. ఈ ముఖాముఖిగా కలుసుకొనుటను ప్రారంభించిన ప్రజలను గుర్తించుము. వారు మోపిన నిందలేమిటి?
3. స్తెఫను ముఖం దేవదూత ముఖంవలె చూడగలుగుటకు, మహాసభ వారికి ఏమి కారణమైయుండవచ్చును?
4. తన సంభాషణనందు స్తెఫను చరిత్రలో ఎంతవరకు వెనుకకు వెళ్ళి ప్రారంభిం చినాడు?
5. తన మీద మోపిన నిందలు అబ్రాహాముతో దేవుని వాగ్దానములను గూర్చిన వని శ్రోతలు అర్థము చేసుకొనుటకు సహాయపడునట్లు స్తెఫను ఎలా ప్రయ త్నించినాడు? అపొ. కార్య. 7:37, 49, 50 చూడుము.
6. ఎట్టైన ఒక మంచి ప్రసంగీకుడు చేయునట్లుగా, స్తెఫను తన సందేశమును తగిన ముగింపునకు తీసికొనివచ్చియున్నాడు. అతడు తన పాఠమును ఎలా ముగించినాడు?
7. అతని ముగింపు మాటలు యూదా నాయకుల కోపము రేపినప్పటికి, స్తెఫనును చంపుటకు వారికేది కారణమైనది?
8. స్తెఫను మరణమును గమనిస్తూ, అభినందిస్తున్న గుర్తింపు కలిగిన వ్యక్తి ఎవరు?
9. వారి దుష్టకార్యమునకు ప్రతిగా స్తెఫను యేసు మాదిరిని ఎలా అనుసరించి నాడు?